17. భిన్నాల సంకలనం పాఠమును బోధించిన పిదప ఉపాధ్యాయుడు విద్యార్థులను మొదటి అభ్యాస సేషన్‌లో పాల్గొన చేశాడు. విద్యార్థులు భిన్నాల సంకలనంలో ప్రావీణ్యతను సాధించుటకు మొదటి అభ్యాస సేషన్‌లో ఉపాధ్యాయుని పాత్ర
 1) నైపుణ్యాల అభ్యసన ప్రాధాన్యతను పునర్బలనం చేయుట
 2) విద్యార్థుల అవగాహనను పరీక్షించి feedback ను అందించుట
 3) కఠినమైన సమస్యలు ప్రయత్నించే సాహసాన్ని చేయమని విద్యార్థులకు సవాలు విసరుట
 4) విద్యార్థుల సహకారం మరియు సహ విద్యార్థుల సమాలోచనకు సదుపాయం కల్పించడం.

18. పాఠశాలలో మొదటిరోజు భయపడిన పిల్లవాడు ఏడవటం, బొటన వ్రేలు చీకటం మొదలైన శైశవప్రవర్తనలు చూపుతాడు
 1) ప్రతిగమనం 2) ప్రక్షేపణం
 3) చర్య 4) హేతువాద వివరణ

19. 1950 సం?లో మనోవిజ్ఞాన శాస్త్రానికి సృజనాత్మకత ' అనే పదాన్ని పరిచయం చేసింది .
 1) ఫ్రాన్సిస్ గాల్టన్ 2) JP గిల్ఫర్డ్
 3) గ్రహంవాలస్ 4) రిచర్డ్ స్మిత్

20. కింది వాటిలో నైతిక వికాసాన్ని అధికంగా ప్రభావితం చేసే వికాసం ?
 1) భాషా వికాసం 2) సామాజిక వికాసం
 3) ఉద్వేగ వికాస 4) సంజ్ఞానాత్మక వికాసం

21. తల్లి శిశువుకు చందమామ రావే, జాబిల్లి రావే అని పాడుతూ గోరుముద్దలు తినిపించేటప్పుడు ఆ శిశువు చంద్రుడికి ప్రాణం ఉందని భావించడం పియాజె పేర్కొన్న ఏ దశకు చెందుతుంది?
 1) పూర్వ భావనాత్మక దశ 2) అమూర్త ప్రచాలక దశ
 3) అంతర్ బౌద్ధిక దశ 4) మూర్త ప్రచాలక దశ

22. హెర్బర్ట్ సోపానములలో చివరి సోపానం ?
 1) సమర్పణ 2) సన్నాహం
 3) అన్వయం 4) సింహావలోకనం

23. ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఈ రోజు మార్కెట్ లోని వివిధ కూరగాయులు ధరల పట్టిక - సేకరణ అనే వ్యక్తిగత ప్రయోజనాన్ని కల్పించి, ఈ నియోజనాలు ఎవరి సహకారం లేకుండా పూర్తిచేయాలని చెప్పాడు - ఇది కోల్‌బర్గ్‌లోని ఏ నైతిక వికాస స్థాయిని తెలియజేస్తుంది
 1) సాంప్రదాయ స్థాయి
 2) ఉత్తర సాంప్రదాయ స్థాయి
 3) పూర్వ సాంప్రదాయ స్థాయి
 4) నైతికతలేని సాంప్రదాయ స్థాయి

24. పునీత్ అనే విద్యార్థికి ఎన్ని పద్ధతుల్లో బోధించినా బరువు, కాలం లాంటి " అమూర్త " అంశాలు నేర్చుకోలేక పోతున్నాడు. ఈ పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయుడికి ఏ అంశానికి సంబంధించిన " మనో వైజ్ఞానిక జ్ఞా నం " అవసరం.
 1) సాంఘిక పరిపక్వత 2) సర్దుబాటు విధానాలు
 3) అభ్యసనా ఉపగమాలు 4) వికాస దశలు

25. విద్యా హక్కు చట్టం ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది ?
 1) 2009 , జనవరి 26 2) 2010 , ఏప్రిల్ 1
 3) 2009 , అగస్టు 15 4) 2010 , జనవరి 1

26. NCF - 2005 ప్రకారం 3,4,5 తరగతులకు ఇంటిపనికి ఇవ్వవలసిన సమయం ?
 1 ) ఇంటిపని ఇవ్వకూడదు 2 ) వారానికి రెండు గంటలు
 3 ) ప్రతిరోజు ఒక గంట 4 ) రోజు రెండు గంటలు

27. NCF - 2005 ను నిర్మించినది
 1) NCTE 2) NCERT
 3) NUEPA 4) CABE

28. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి, శత్రువు యొక్క శత్రువు మిత్రుడు అనే వాక్యాలు ఈక్రింది వానిలో దేనిని సూచిస్తున్నాయి
 1) వైఖరులు 2) అభిరుచి
 3) ప్రజ్ఞ 4) సహజ సామర్థ్యాలు

29. తరగతి గదిలో విద్యార్థుల అభిరుచులను తెలుసుకొనుటకు , అభిరుచుల లక్షణం కాని దానిని ఉపాధ్యాయుడిగా ఎలా గుర్తిస్తావు?
 1) అంతర్గత ప్రేరణకు దోహదపడటం
 2) నిగూఢ అభ్యసనం
 3) విద్యార్థులలోని అభిరుచులు మాపనం చేయవచ్చు
 4) ఒక వస్తువు పట్ల అనుకూలంగా ప్రవర్తించే ధోరణి

30. భేదాత్మక సహజ సామర్థ్య పరీక్ష (DATB) యొక్క ఉప పరీక్షలలో లేనిది ?
 1) శాబ్దిక వివేచనం 2) వస్తు సమాఖ్య
 3) స్థాన సంబంధాలు 4) అమూర్త వివేచనం

## తెలుగు కాంటెంట్ & పెడగోజి

31. క్రింది వారిలో ఏకపాద మకుట శతకం
 1) సుమతీశతకం 2) భాస్కర శతకం
 3) వేమన శతకం 4) శ్రీకాళహస్తీశ్వర శతకం

32. నేను నిన్నేమన్నానని నన్ను... అనే వాక్యంలో గల అలంకారం
 1) వృత్త్యానుప్రాస అలంకారం
 2) ఛేకానుప్రాస అలంకారం
 3) లాటానుప్రాస అలంకారం
 4)అంత్యానుప్రాస అలంకారం

33. సింహాసనాద్వాత్రింశిక రచించిన కవి
 1) మల్లినాథ సూరి 2) కొలవి గోపరాజు
 3) అద్దంకి గంగాధర కవి 4) భోజుడు

34. కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి పొందిన తొలి రచన
 1) విశ్వంభర 2) రామాయణ కల్పవృక్షం
 3) ఆంధ్రుల సాంఘిక చరిత్ర 4) మహాప్రస్థానం

35. భాగవతంలోని భాగాలకు గల పేరు
 1) పర్వాలు 2) కాండలు
 3) స్కంధాలు 4) అంగాలు

36. ఓహోహో, ఎదురెదురు...... అనే పదాలు సూచించే సంధి
 1) ద్విరుక్తటకార సంధి 2) గుణసంధి
 3) వృద్ధి సంధి 4) ఆమ్రేడిత సంధి



LIVEWORKSHEETS